

# యేసు ప్రభువును గూర్చిన సువార్త

## పుస్తక పరిచయము

యేసుక్రీస్తును గూర్చిన సువార్త అను ఈ చిన్న పుస్తకము :

1. యేసుక్రీస్తును పరిచయము చేయు పుస్తకము లేక
2. యేసుక్రీస్తును గూర్చిన సువార్త యొక్క ప్రచారము లేక
3. యేసుక్రీస్తును గురించిన సువార్తను లోక మందంతట ప్రకటింప సహాయపడు ఒక పరికరమని చెప్పవచ్చు.

దీనిని గురించి ఇంకను తెలిసి కొనుటకును.

యేసును గూర్చిన విశ్వాసమందు ఎదుగుటకును.

వేదము లేక దాని తరువాతి భాగము.

క్రొత్త నిబంధనను మీరు చదవండి.

వీలగు వరకు పరిపూర్ణముగా యేసును ఎరిగి దేవుని గొప్ప ఆశీస్సులను పొందుకొను ఉద్దేశముతో చదవండి.

- లెనార్డు గాల్‌స్టర్

# THE GOOD NEWS ABOUT JESUS

## From the New Testament

Copyright @ 1992 by LENARD GALSTER

To my wife Ruth, and son David

1st printing 1979

*500,000 copies in print in English, French, Chinese, Spanish, Hindi, Arabic, Russian, German, Vietnamese, Korean, Thai, Karen, Samoan, Swahili, Latvin, Lithuanian, Luhyan, Ukrainian, Krahn, Somali, Amharic, Oromo, Urdu, Telugu, Tamil, Malayalam as well as Braille and Large print. Kannada and other languages are in preparation.*


*5000 Copies of this Telugu Edition is printed at the Sree Vanitha Offset Press, Chittoor.*

2007

***Translator** : Rev. V. L. Murthy Manohar*
***Cover Design**: Lenard Galster*
***Art work** : Mark Watkins*


వేదవాక్య భాగములు ఇండియా వేదాగమ సంఘం యొక్క అనుమతితో తమిళ R. V. ప్రచురణ నుండి తీయబడెను.

# యేసు క్రీస్తును గూర్చిన సువార్త



వేద గ్రంథము క్రొత్త నిబంధన నుండి
సంగ్రహించబడినది

# యేసు క్రీస్తును గూర్చిన సువార్త



# యేసు క్రీస్తును గూర్చిన సువార్త

వేద గ్రంథం క్రొత్త నిబంధన నుండి ప్రచురింపబడినది

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | యేసు నందు దేవుడు లోకమునకు వచ్చియున్నారు | 6 |
| 2. | యేసు క్రీస్తు మానవ రూపమును గూర్చి కొన్ని సూచనలు | 8 |
| 3. | తన శిష్యులుగా ఉండుటకు యేసు మనుష్యులను పిలుచును. | 13 |
| 4. | యేసు తన పిల్లలకు బోధించెను, వారిని ఆశీర్వదించెను. | 16 |
| 5. | యేసు తనను వెంబడించు వారి అక్కరలను తీర్చును. | 18 |
| 6. | యేసు విన్నపములకు జవాబిచ్చును. | 20 |
| 7. | యేసు పాపమును క్షమించి ప్రజల వ్యాధులను స్వస్థ పరుచును. | 22 |
| 8. | యేసు ప్రజలను సంపూర్ణ జీవితమునకు దేవుని చెంతకు నడిపించెను. | 25 |
| 9. | యేసు లోకమునకు రక్షణనిచ్చును. ( విడుదల నిచ్చును ) | 29 |
| 10. | యేసు తన బిడ్డలకు క్రొత్త జీవితమిచ్చును. | 40 |
| 11. | యేసు తన సంఘమును నింపును. | 46 |
| 12. | యేసు తన పిల్లలను నిత్యరాజ్యమందు చేర్చుకొనునను. | 51 |

## యేసు నందు దేవుడు లోకము లోనికి వచ్చియున్నాడు

### 1. యేసు క్రీస్తు ద్వారా దేవుడు ప్రజల వద్దకువచ్చును.

దేవుని కుమారుడైన యేసు క్రీస్తు యొక్క సువార్త ప్రారంభము ( మార్కు 1:1 )

దేవుని సమస్త పరిపూర్ణత కుమారుడైన యేసు క్రీస్తులో నివసింపవలెనని తండ్రియైన దేవుడు తానే ఆశించెను ( కొలస్సీ 1:19-20 )

కాలము పరిపూర్ణ మైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. అతడు ఒక మానవ తల్లి యొక్క కుమారునిగా వచ్చెను ( గలతీయులు 4:5 )



**2. "యేసు" అను పేరునకు " పాపము నుండి విమోచించు వాడని" అర్థము.**

ఆమె ఒక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను ( మత్తయి 1:21)

**3. రక్షకుడును, ప్రభువును అయిన యేసు యొక్క రాకడ సంతోషమును తెచ్చును.**

దేవదూత గొల్లెల కాపరులతో " భయపడకుడి ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్త మానము నేను మీకు తెలియచేయుచున్నాను, దావీదు పట్టణ మందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు ( లూకా 2:10,11 )

**4. యేసు పుట్టి, జీవించి, సంచరించి దైవ కార్యములు చేసిన స్థలము నేటికిని ఉన్నవి.**

రాజైన హేరోదు దినముల యందు యూదయ దేశపు బెత్లెహేములో యేసు పుట్టెను ( మత్తయి 2:1 )

యోహాను చెరలో ఉంచబడెనని యేసు విని గలిలైయకు తిరిగి వెళ్ళి నజరేతును విడిచి జబూలూను నఫ్తాలియను దేశముల ప్రాంతములలో సముద్ర తీరమందలి కపెర్నహూముకు వచ్చికాపురముండెను (మత్తయి 4:12,13)

యేసు బోధింప మొదలుపెట్టినప్పుడు ఆయన దాదాపు ముప్పదిఏండ్ల యీడు గలవాడై యుండెను (లూకా 3:23)

## యేసు యొక్క మానవ రూపమును గూర్చిన కొన్ని సూచనలు

### 5. సూక్ష్మబుద్ధి మరియు హృదయాకర్షణ గుణములు గలిగినవాడు యేసు.

ఆయన మాటలు వినినవారందరు ఆయన జ్ఞానమునకు ప్రత్యుత్తరములకును విస్మయ మొందిరి ( లూకా 2:47 )

ఆయన శాస్త్రుల వలె గాక అధికారము గలవాని వలె వారికి బోధించెను గనుక వారు ఆయన బోధనకు ఆశ్చర్యపడిరి. ( మార్కు 1:22 )

అప్పుడందురు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు ఆయన నోటి నుండి వచ్చిన దయ గల మాటలకు ఆశ్చర్యపడిరి ( లూకా 4:22 )



### 6. యేసు ప్రఖ్యాతిగాంచినవాడు.

గలిలయ, దెకసొలి, యెరూషలేము, యూదయ అను ప్రదేశముల నుండియు యొర్దానుకు ఆవల నుండియు బహుజన సమూహములు ఆయనను వెంబడించిరి (మత్తయి 4:25)

ఆయన యెరూషలేము లోనికి వచ్చినప్పుడు పట్టణ మంతయు ఆయన ఎవరో అని కలవరపడెను (మత్తయి 21:10)

### 7. యేసు దీనుడు విధేయతయు గలవాడు.

"నేను సాత్వికుడను దీన మనస్సు గలవాడను గనుక మీ మీద నాకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును" (మత్తయి 11:29)

### 8. యేసు ప్రేమ గలిగియుండును.

"తండ్రి నన్ను ఎలాగు ప్రేమించెనో నేనును మిమ్మును అలాగు ప్రేమించితిని నా ప్రేమ యందు నిలిచి యుండుడి" (యోహాను 15:9)

### 9. ఆనందము చేత నిండిన వాడు యేసు

ఆగడియ లోనే యేసు పరిశుద్ధాత్మ యందు బహుగా ఆనందించెను (లూకా 10:21)

" మీ యందు నా సంతోషము ఉండవలెననియు మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు ఈ సంగతులను మీతో చెప్పుచున్నాను" ( యోహాను 15:11 )

**10. యేసు విధేయత గలవాడు.**

దాసుడు తన యజమానుడు చేయుదానిని ఎరుగడు, గనుక ఇక మిమ్మును దాసులని పిలవక స్నేహితులని పిలుచుచున్నాను ఎందుకనగా నేను నా తండ్రి వలన వినిన సంగతులను మీకు తెలియజేసితిని ( యోహాను 15:15 )

**11. యేసు తన ప్రజల కొరకు పరితపించెను.**

ఆయన యెరుషలేము పట్టణమును సమీపించినప్పుడు దానిని చూచి దాని విషయమై యేడ్చి నీవు ఈ దిన మందైనను సమాధాన సంబంధమైన సంగతలను తెలుసుకొనిన యెడల నీ కెంతో మేలు (లూకా 19:41)

అప్పుడు యేసు మరణమగునంతగా నా ప్రాణము బహు దు:ఖములో మునిగి యున్నది (మత్తయి 26:38)

స్నేహితుడైన లాజరు మరణించిన విషయము గురించి మాట్లాడుతున్నప్పుడు యేసు కన్నీరు కార్చెను (యోహాను 11:35)

**12. యేసు బాధపడువాడు.**

అంతట యేసు వారితో కూడ గత్సేమనే అనబడిన చోటికి వచ్చి " నేను అక్కడికి వెళ్ళి ప్రార్థన చేసి వచ్చువరకు

మీరిక్కడ కూర్చుండుడని శిష్యులతో చెప్పి పేతురును జబదయి ఇద్దరు కుమారులను వెంటబెట్టుకొని పోయి దు:ఖ పడుటకును చింతాక్రాంతు డగుటకును మొదలు పెట్టెను (మత్తయి 26:36,37)

**13. న్యాయముగా కోపించువాడు యేసు.**

ఆయన వారి (స్వార్ధపరులైన పరిశయులను) హృదయ కాఠిన్యమునకు దు:ఖపడి కోపముతో వారిని కలియ జూచెను. ( మార్కు 3:5 )

**14. యేసు శాంత స్వభావము గలవాడు.**

ఆయనగొఱ్ఱెవలె వధకు తేబడెను, బొచ్చుకత్తిరించు వాని యెదుట గొఱ్ఱెపిల్ల ఎలాగు మౌనముగా ఉండునో అలాగే అయన నోరుతెరవకుండెను. ( అపోస్థ–కార్య 8:32 )

**15. యేసు పాపములేనివాడు.**

ఆయన పాపము చేయలేదు, ఆయన నోటను ఏకపటమును కనబడలేదు (1 పేతురు 2:22 )

**16. యేసు క్షమించువాడు.**

అప్పుడు యేసు తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమని చెప్పెను. (లూకా 23:34 )

**17. యేసు సర్వశక్తిమంతుడు.**

యేసు వారి యొద్దకు వచ్చి - పరలోక మందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇవ్వబడియున్నదని చెప్పెను, ( మత్తయి 28:18 )

**18. యేసు సమస్తమైన ఘనత నొందినవాడు.**

యేసు శిష్యుల యెదుట రూపాంతరము పొందెను. ఆయన ముఖము సూర్యుని వలె ప్రకాశించెను. ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లని వాయెను. ( మత్తయి 17:2 )

సింహాసనము నందు ఆశీనుడైనవాడు దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలిన వాడు, మరకతము వలె ప్రకాశించు ఇంద్ర దనుస్సు సింహాసనమును ఆవరించి యుండెను ( ప్రకటన 4:3 )

భాగము మూడు

## తన శిష్యులుగా నుండుటకు యేసు మనుష్యులను పిలుచును.

**19. తన వద్దకు వచ్చుటకును తనతో నుండుటకును మనుష్యులను పిలుచు యేసు. అందరు నా యొద్దకు రండి ( మత్తయి 11:28 )**

మరునాడు ఆయన గలిలయకు వెళ్ళగోరి ఫిలిప్పను కనుగొని నన్ను వెంబడించుమని అతనితో చెప్పను. (యోహాను 1:43)

యేసు అక్కడ నుండి వెళ్ళుచు సుంకపుమెట్టునొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి



"నన్ను వెంబడించు మని అతనితో చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను". (మత్తయి 9:9)

ఉదయమైనప్పుడు ఆయన తన శిష్యులను పిలిచి వారిలో పండ్రెండు మందిని ఏర్పరచి వారికి అపోస్థలులు అను పేరు పెట్టెను. వీరెవరనగా ఆయన ఎవరికి పేతురు అను మారు పేరు పెట్టెనో ఆసీమోను అతని సహోదరుడైన అంద్రెయ, యాకోబు, యోహాను, ఫిలిప్పు, బర్తొలోమయి, మత్తయి తోమా, అల్పాయి కుమారుడైన యాకోబు, జలోతె అనబడిన సీమోను, యాకోబు సహోదరుడైన యూదా, ద్రోహియైన ఇస్కరు యోతుయూదా అనువారు. (లూకా 6:13-16)

నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి యుండునని వారితో చెప్పెను. (యోహాను 8 :12)

యేసు తన శిష్యులను చూచి - ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తనను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తుకొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దాని పోగొట్టుకొనును

నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టు కొనువాడు దాని దక్కించుకొనును. (మత్తయి 16:24, 25)

యేసు వారినిచూచి " నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులుగా చేసెదనని వారితో చెప్పెను. (మార్కు 1:17)

"కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులను గాచేయుడి". (మత్తయి. 28:19)

"పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేము నందును, యూదయ సమరయదేశములందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు". (అపోస్థలుల కార్య 1 : 8)



## యేసు తన ప్రజలకు బోధించుచున్నాడు. వారిని ఆశీర్వదించుచున్నాడు

### 20. యేసుతన శిష్యులకు బోధించును.

యేసు ఆజనసమూహమును చూచి కొండ ఎక్కి కూర్చుండగా ఆయన శిష్యులు ఆయన యొద్దకు వచ్చిరి. అప్పుడాయన నోరు తెరచి యీలాగు బోధింపసాగెను. (ముత్తయి 5:1-2)

నికోదేమను పరిశయుడు రాత్రి వేళ ఆయన యొద్దకు వచ్చి బోధకుడా నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడవని నేనెరుగుదును, దేవుడు తోడైయుంటేనేకాని



నీవుచేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేదని ఆయనతో చెప్పెను (యోహాను 3:2)

**21. యేసు తనను వెంబడించువారికి ఆశీర్వాదముల నిచ్చెను.**

యేసు చిన్నబిడ్డలను ఎత్తికౌగిలించుకొని, వారి మీద చేతులుంచి ఆశీర్వదించెను (మార్కు 10:16)

ఆయన బేతనీయ వరకు తన శిష్యులను తీసుకొనిపోయి చేతులెత్తి వారిని ఆశీర్వదించెను. (లూకా 24:50)

ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. నేను సాత్వికుడను, దీన మనస్సు గలవాడను గనుక మీ మీద నా కాడి ఎత్తుకొని నాయొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణమునకు విశ్రాంతి దొరుకును, ఏలయనగా నాకాడి సులువుగాను, నాభారము తేలికగాను ఉన్నదని చెప్పెను ( మత్తయి 11:28-30)

గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది మరి సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని చెప్పెను (యోహాను 10:10)

## యేసు తనను వెంబడించువారి అక్కరలను తీర్చుచున్నాడు.

**22. యేసు తనను వెంబడించు వారి యొక్క శారీరక మరియు ఆత్మీయ వస్తువుల అవసరాలను అనుగ్రహించును.**

యేసు ఆ ఐదు రొట్టెలను రెండు చేపలను పట్టుకొని, ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి, ఆ రొట్టెలను విరిచి వారికి వడ్డించుటకు తన శిష్యులకిచ్చుచుండెను. ఆ రెండు చేపలను అందరికి పంచి పెట్టెను. (మార్కు 6 : 41)




యేసు వారి సమాజ మందిరములలో ఉపదేశించుచు, దేవుని రాజ్య సువార్తను బోధించుచు, ప్రజలలోని ప్రతి వ్యాధిని, ప్రతి రోగమును స్వస్థ పరుచుచుండెను. (మత్తయి 4 : 23)

జీవాహారము నేనే నా యొద్దకు వచ్చు వాడు ఏ మాత్రము ఆకలిగొనడు, నాయందు విశ్వాసముంచు వాడు ఎప్పుడును దప్పిగొనడు. (యోహాను 6 : 35 )

యేసు దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తి మంతమునైయుండి, తన శక్తిగల మాటచేత సమస్తమును నిర్వహించును. ( హెబ్రీ 1:3)


దేవుడు తన ఐశ్వర్యముచొప్పున క్రీస్తు యేసు సందలి మహిమలో మీ ప్రతి అవసరతను తీర్చును. (ఫిలిప్పీ 4 : 19)



## యేసు విన్నపములకు జవాబిచ్చును.

### 23. తన వద్దకు వచ్చు ప్రజల కొరతలను విని యేసు సహాయము చేయును.

ఒక కుష్ఠ రోగి వచ్చి ఆయనను ఆరాదించి ప్రభువా, నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవనెను. అందుకాయన చెయ్యిచాపి వాని ముట్టి నాకిష్టమే నీవు శుద్ధుడవు కమ్మని చెప్పగా తక్షణమే వాని కుష్ఠరోగము శుద్ధియాయెను. (మత్తయి 8:2,3)



యేసు కపెర్నహూములో ప్రవేశించినప్పుడు ఒక శతాధిపతి ఆయన యొద్దకు వచ్చి – ప్రభువా నా దాసుడు పక్షవాయువుతో మిగుల బాధపడుచు ఇంటిలో పడియున్నాడని చెప్పి, ఆయనను వేడుకొనెను యేసు నేను వచ్చి వాని స్వస్థపరిచెదనని చెప్పెను. (మత్తయి 8:5,7)

ప్రభువా మా కన్నులు తెరవవలెనని ఇద్దరు గ్రుడ్డివారు వేడిరి, కాబట్టి యేసు కనికరపడి వారి కన్నులు ముట్టెను, వెంటనే వారు దృష్టి పొంది ఆయన వెంట వెళ్ళిరి (మత్తయి 20:33,34)

గాలి బహుతీవరముగా నుండుట చూచి ( పేతురు ) భయపడి మునిగిపోసాగి – ప్రభువా నన్ను రక్షింపుమని కేకలు వేసెను, వెంటనే యేసు చేయి చాపి అతని పట్టుకొని అల్ప విశ్వాసీ! ఎందుకు సందేహించితివనెను (మత్తయి 14:30–31)

అడుగుడి మీకియ్యబడును, వెదకుడు మీకు దొరుకును, తట్టుడి మీకు తీయబడును. (మత్తయి 7:7)

యేసు అది విని – అమ్మా, నీ విశ్వాసము గొప్పది నీవు కోరినట్లే నీకు అగును గాక అనెను. (మత్తయి 15:28)

## యేసు పాపమును క్షమించి, ప్రజల వ్యాధులను కూడ స్వస్థపరచును.

### 24. యేసు పాపమును క్షమించును.

పక్షవాయువు గలవానిని పరుపుతో కూడ మోసికొని వచ్చిన వారి విశ్వాసమును యేసు చూచి, మనుష్యుడా నీ పాపములు క్షమించబడి యున్నవని వానితో చెప్పగా శాస్త్రులు, పరిశయ్యులును దేవదూషణ చేయుచున్న ఇతడెవడు? దేవుడొక్కడే తప్ప మరి ఎవడు పాపములు క్షమింపగలడని ఆలోచించుకొన సాగిరి. యేసు వారి ఆలోచన లెరిగి మీరు మీ హృదయములలో ఏమి ఆలోచించుచున్నారు? నీ పాపములు క్షమింపబడి యున్నవని చెప్పుట సులభమా? నీవు లేచి నడువమని చెప్పుట సులభమా? అయితే పాపములు క్షమించుటకు మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలుసుకొనవలెను. అని వారితో చెప్పి, పక్ష వాయువు గలవానిచూచి నీవులేచి నీమంచమెత్తుకొని నీ ఇంటికి వెళ్ళమని నీతోచెప్పుచున్నాననెను. వెంటనే వాడు వారి ఎదట లేచి, తాను పరుండిన మంచము ఎత్తుకొని దేవుని మహిమ పరచుచు తన ఇంటికి వెళ్ళెను (లూకా 5:20-25)

యేసు "నేనును నీకు శిక్ష విధింపను, నీవు వెళ్ళి ఇక పాపముచేయకు" అని ఆమెతో చెప్పెను. (యోహాను 8:11)

తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు, కనుక వీరిని క్షమించుమని చెప్పెను. (లూకా 23:24)


ఇది మంచి దనియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అను కూలమైనదియు నైయున్నది మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు. (1. తిమోతి 2: 3,4)



లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు (యోహాను 3:17)

## 25. వ్యాధిగ్రస్తులను యేసు స్వస్థపరచుట

యేసు పేతురింటిలో ప్రవేశించి, జ్వరముతో పడియున్న అతని అత్తను చూచి ఆమె చెయ్యిముట్టగా జ్వరమామెను విడిచెను. అంతట ఆమె లేచి ఆయనకు ఉపచారము చేయసాగెను. సాయంకాలమైనపుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసుకొని వచ్చిరి. ఆయన తన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. (మత్తయి 8:14-16)



యేసు యొక్క కీర్తి సిరియదేశమంతట వ్యాపించెను. ఆదేశములో నానావిధములైన రోగముచేతను, వేదనల చేతను పీడింపబడిన వ్యాధి గ్రస్తుల నందరిని దయ్యములు పట్టిన వారిని చాంద్రరోగులను, పక్షవాయువుగల వారిని ఆయన యొద్దకు తీసుకొని రాగా ఆయన వారిని స్వస్థ పరచెను. (మత్తయి 4 : 24)

## యేసు ప్రజలను దేవుని చెంతకు నిత్యజీవమునకు నడిపించును.

**26. మంచి కాపరియైన యేసు-తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మయైన దేవుని చెంతకు నడిపించును. "త్రిత్వము" అనగా మూడు మనుష్య అంశము గల ఒకే దేవుడు, 'త్రియేక దేవుడు' అనబడును.**

"నేను గొఱ్ఱెలకు మంచికాపరిని, మంచికాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును" (యోహాను 10 : 11 )

యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును, నాద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకురాడు, మీరు నన్ను ఎరిగియుంటే నా తండ్రిని ఎరిగియుందురు. ఇప్పటి నుండి మీరాయనను ఎరుగుదురు. ఆయనను చూచియున్నారని చెప్పెను. అప్పుడు ఫిలిప్పు - ప్రభువా తండ్రిని మాకు కనబరచుము. మాకంతేచాలునని ఆయనతో చెప్పగా యేసు - ఫిలిప్పు నేనింత కాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడనెను. ( యోహాను . 14:6-9 )

నేనును తండ్రియును ఏకమైయున్నామని యేసుచెప్పెను. (యోహాను 10:30)

నేను తండ్రిని వేడు కొందును మీయొద్దకు ఆయన వేరొక ఆదరణ కర్తను అనగా సత్య స్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. (యోహాను 14:16-17)

తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి, నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకముచేయును (యోహాను 14:26)

కాబట్టి మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులుగాచేయుడి. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ యొక్కనామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటి నన్నింటిని గైకొను నట్లు వారికి ఉపదేశించుడి (మత్తయి 28:19-20 )

మనదేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. నీవు నీ పూర్ణ హృదయముతోను, నీపూర్ణ ఆత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ. నిన్నువలెనీ పొరుగు వానిని ప్రేమింపవలెను. (మార్కు 12:29-31)

**27. తనవాక్యము, మార్గముగా ప్రజలను యేసు నిత్య జీవమునకు నడిపించును.**

నా గొఱ్ఱెలు నా స్వరము వినును. నేను వాటి నెరుగుదును. అవి నన్నువెంబడించును. (యోహాను 10 :27 )

క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకుశక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు గనుక నీవు నేర్చుకొని రూఢియని తెలిసుకొన్నవి ఎవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటి యందు నిలకడగా ఉండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండు నట్లు ప్రతి లేఖనము దైవాదేశము వలన



కలిగి ఉపదేశించుటకును ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతి యందు ఉపదేశించుటకును ప్రయోజనకరమైయున్నది. (2.తిమోతి 3:15-17)

యేసు తన శిష్యులను చూచి ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తనను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తుకొని నన్ను వెంబడింపవలెను, తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దానిపోగొట్టుకొనును. నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొను వాడు దాని దక్కించుకొనును. ( మత్తయి 16 : 24-25 )

నేను వాటికి నిత్య జీవ మిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు. ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు. (యోహాను 10:28)

మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణముకావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను. (యోహాను 15:11)

భాగము తొమ్మిది

## యేసులోకమునకు విమోచన నిచ్చును.

### 28. అందరి కొరకు యేసు తన ప్రాణమిచ్చెను.

నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తుమన పాపముల నిమిత్తము మృతి పొందెను అనుటయే. (1 కొరింథి 15:3)

ఎవడును నాప్రాణమును తీసుకొనడు, నా అంతటనేనే దాని పెట్టుచున్నాను ( యోహాను 10:18)

వారు యేసును తీసికొనిపోయిరి. ఆయన తన సిలువ మోసికొని కపాల స్థలమను చోటికి వెళ్ళెను. హెబ్రీ భాషలో దానికి గొల్గొతా అని పేరు. అక్కడ ఈ వైపున ఒకనిని ఆవైపున ఒకనిని మధ్యన యేసును వుంచి ఆయనతో కూడ ఇద్దరిని సిలువవేసిరి (యోహాను 19:16-18)

అటుతరువాత సమస్తమును అప్పటికి సమాప్తమైనదని యేసు ఎరిగి లేఖనము నెరవేరునట్లు దప్పిగొను చున్నాననెను, చిరకతో నిండియున్న యొక్క పాత్ర అక్కడ పెట్టబడియుండెను గనుక వారు ఒక స్పంజీని చిరకతో నింపి హిస్సోపు పుడకకు తగిలించి ఆయన నోటికి అందించిరి. యేసు ఆచిరక పుచ్చుకొని సమాప్తమైనదనిచెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను (యోహాను 19:28-30)

యేసు క్రీస్తు అందరి కొరకు మృతిపొందెను (2 కొరింథీ 5:15)

మనమింకను పాపులమై యుండగానే యేసు క్రీస్తు మనకొరకు చనిపోయెను ( రోమా 5 : 8 )


మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయం వస్తువుల చేత మీరు విమోచింపబడలేదుగాని, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱె పిల్లవంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీ రెరుగుదురు. (1 పేతురు 1:18-19)

ఇదిగోలోకపాపమును మోసికొని పోవుదేవుని గొఱ్ఱెపిల్ల (యోహాను 1:29 )

## 29. దేవుని యందుంచు మన విశ్వాసము యొక్క వస్తువు యేసు క్రీస్తే.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్య జీవముపొందునట్లు ఆయనను అనుగ్రహించెను. (యోహాను 3:16)

విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు, మన ఎదుట వుంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము (హెబ్రీ 12 : 2)



## 30. అంధకారమునుండియు, శిక్షయొక్క తీర్పునుండియు యేసు మనులను విడిపించును.

ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి తన ప్రియ కుమారుని యొక్క రాజ్యనివాసులుగా చేసెను. ఆకుమారుని రక్తము ద్వారా మనకు విమోచనము అనగా పాపక్షమాపణ కలుగుచున్నది. (కొలస్స 1:13-14)

కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్నవారికి ఏ శిక్షావిధియులేదు. (రోమా 8 : 1)

నామాటవిని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచు వాడు నిత్య జీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడు (యోహాను 5:24)

## 31. యేసు పాపములను క్షమించి మనలను పరిశుద్ధపరచును.

ఆయనవారి విశ్వాసముచూచి మనుష్యుడా నీ పాపములు క్షమింపబడియున్నవనెను (లూకా 5:20)

యేసుకూడ తన స్వరక్తముచేత ప్రజలను పరిశుద్ధ పరచుటకై గవిని వెలుపట శ్రమ నొందెను, మరణించెను (హెబ్రీ 13:12)

దేవుని కుమారుడైన యేసు క్రీస్తు రక్తము ప్రతిపాపము నుండి మనులను పవిత్రులనుగాచేయును (1 యోహాను 1:7)

**32. మనము పాపములేనివారమని యేసు చెప్పి ప్రకటించెను.**

అనేకమైన అపరాధముల కొరకు వచ్చినదై మనుష్యులు నీతి మంతులుగా తీర్చబడుటకు కారణమాయెను. (రోమా 5:16)

**33. యేసుతో ఐక్యమైన స్థితిలో ఆత్మ యందు మనము జీవించియున్నాము.**

దేవుడు కరుణా సంపన్నుడై యుండి మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడ బ్రతికించెను. (ఎఫెసి 2:4-5)

మీరు క్షయబీజము నుండి గాక, శాశ్వత మగుజీవము గల నిత్యము నిలుచు దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి తిరిగి పుట్టినవారు. (1 పేతురు 1:23)

మన రక్షకుడైన దేవుని యొక్క దయయు మానవుల

యొడల ఆయనకున్న ప్రేమయు ప్రత్యక్షమైనప్పుడు మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక తన కనికరము చొప్పననే పునర్ జన్మ సంబంధమైన శుద్ధీకరణ ద్వారాను, పరిశుద్ధాత్మవలనను నూతన పరచుట ద్వారాను మనలను రక్షించెను. ( తీతు 3:4,5 )

## 34. యేసుక్రీస్తును విశ్వసించు కారణముగా మనము దేవుని ఎదుట నీతిమంతులుగా ఉంచబడితిమి.

ధర్మశాస్త్రము సంబధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతి మంతుడని తీర్చబడడు ఏలయనగా ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది. ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు నేరుగా దేవుని నీతి బయటపడుచున్నది. దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు. అది యేసుక్రీస్తునందలి విశ్వాశమూలమైనదై నమ్మువారందరికిని కలుగు దేవుని నీతియైయున్నది. ఏ భేధమునులేదు అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే క్రీస్తుయేసు నందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. ( రోమా 3:20,24 ).

క్రియల వలనకాక భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచు వానికి వాని విశ్వాసము నీతిగా ఎంచుబడుచున్నది. ( రోమా 4:5 ).

మనమాయన యందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయనను మన నిమిత్తము పాపముగా చేసెను. ( 2 కొరింథి 5:21)

**35. యేసు మనలను దేవుని కోపము నుండి విమోచించి తనతో సమాధానం చేసికొనుచున్నాడు.**

మనము యేసు రక్తము వలన ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము. (రోమా 5:9)

విశ్వాసమూలమున మనము నీతిమంతులుగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాదానము కలిగియున్నాము. (రోమా 5:1)

**36. సాతానును, మరణము యొక్క శక్తిని యేసు జయించెను.**

పిల్లలు రక్తమాంశములు గల వారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గల వానిని అనగా పిశాచిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంశములలో పాలివాడాయెను. (హెబ్రీ 2:14-15 )

**37. యేసు మనలను తన స్నేహితులుగా చేసెను.**

శత్రువులమై యుండగా ఆయన కుమారుని మరణము ద్వార మనము దేవునితో సమాధాన పరచబడితిమి. (రోమా 5:10)

తన సన్నిధిని పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను, నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమును మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను. (కొలస్స 1:22)

**38. మనము ఆయనకు సొంతమైనవారుగా నుండుటకు యేసు మనలను ఎన్నుకొనెను.**

మీరు నన్ను ఎన్నుకొనలేదు, నేను మిమ్ములను ఎన్నుకొని నియమించితిని. ( యోహాను 15:16 )

మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును ప్రత్యేకమైన ప్రజలునైయున్నారు. (1 పేతురు 2:9).

మీరు విలువపెట్టికొన బడినవారు గనుక మనుష్యులకు దాసులు కాకుడి (1 కొరింథీ 7:23 )

**39. యేసు మనలను ప్రేమించెను.**

తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటే ఎక్కువ ప్రేమ గలవాడెవడు ? (యోహాను 15:13)

తండ్రి నన్ను ఎలాగు ప్రేమించెనో నేనును మిమ్ము అలాగు ప్రేమించితిని. (యోహాను 15:9)

**40. యేసు మనలను స్వస్థపరచును.**

ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థతనొందితిరి (1 పేతురు 2:24)

**41. యేసు మనకు సంతోష మిచ్చును.**

మీ యందు నా సంతోషము ఉండవలెననియు మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు ఈ సంగతలను మీ తో చెప్పుచున్నాను (యోహాను 15:11)

తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు, తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. ( రోమా 4:7 )

జన సమూహమంతయు ఆయన చేసిన ఘనకార్యము లన్నింటిని చూచి సంతోషించెను. ( లూకా 13:17 ).

మీ పేరులు పరలోకమందు వ్రాయబడియున్నవని సంతోషించుడని వారితో చెప్పెను. ( లూకా 10:20 ).

## 42. యేసు మన కొరకు పరలోకమందు ఒక స్థలమును ఏర్పాటు చేయుచున్నాడు.

నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. ( యోహాను 14:2 ).

## 43. యేసు తన బిడ్డలకు నిరంతరమైన నిజ జీవితము నిచ్చును.

పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్య జీవము. (రోమా 6:23).

నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను. అవి ఎన్నటికిని నశింపవు. ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు. (యోహాను 10:28)

యేసు మార్తతో " పునరుత్థానమును జీవమును నేనే. నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నా యందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నిటికిని చనిపోడు. ( యోహాను 11:25,26 ).


అందుకాయన వానితో ” - నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయము గానితో చెప్పుచున్నాను. ( లూకా 23:43 ).

**44. యేసులోకమునకు విమోచన నిచ్చును.**

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16)

మరి ఎవని వలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్య బడిన మరి ఏ నామమునను రక్షణ పొందలేము (అపోస్త 4:12)

యేసు జక్కయ్యను చూచి - “ నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నది అనెను. (లూకా 19:9 )



## యేసు తన బిడ్డలకు నూతన జీవితమిచ్చును.

### 45. మరణించి తిరిగి లేచిన యేసు తనను వెంబడించిన వారికి దర్శన మిచ్చును.

యేసు మగ్దలేనె మరియను చూచి " అమ్మా ఎందుకు ఏడ్చుచున్నావు ఎవనిని వెదుకుచున్నావు అని ఆమెను అడుగగా ఆమె ఆయన తోటమాలి అనుకొని, అయ్యా నీవు ఆయనను మోసుకొనిపోయినయెడల ఆయనను ఎక్కడ ఉంచితివో నాతో చెప్పుము నేను ఆయనను ఎత్తుకొని పోదునని చెప్పెను - యేసు ఆమెను చూచి మరియా అని పిలిచెను. ఆమె ఆయన వైపు తిరిగి ఆయనను హెబ్రీ



భాషలో రబ్బూనీ అని పిలిచెను , ఆమాటకు బోధకుడని అర్థము ( యోహాను 20:15-16)

యేసు ఇక్కడ (సమాధిలో) లేడు తాను చెప్పినట్లే ఆయన లేచియున్నాడు. రండి ప్రభువును ఉంచిన స్థలము చూచి త్వరగా వెళ్ళి ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి, ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్ళుచున్నాడు. అక్కడ మీరు ఆయనను చూతురు. ఇదిగో మీతో చెప్పితిననెను. వారు భయముతోను, మహా అనందముతోను సమాధి యొద్ద నుండి త్వరగా వెళ్ళి ఆయన శిష్యులకు ఆవర్తమానము తెలుప పరుగెత్తుచుండగా యేసు వారిని ఎదుర్కొని మీకందరికి శుభమని చెప్పెను. వారు ఆయన యొద్దకు వచ్చి ఆయన పాదములు పట్టుకొని ఆయనను ఆరాదించిరి. (మత్తయి 28:6-9)

యేసు శ్రమ పడిన తరువాత నలుబది దినముల వరకు వారికగుపడుచు దేవుని రాజ్యవిషయములను గూర్చి బోధించుచు అనేక పొరబడవీలులేని ఋజువులను చూపి వారికి తనను తాను సజీవునిగా కనపరచుకొనెను. (అపోస్థలుల కార్య 1:3 )

నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము మూడవ

దినమున లేపబడెను. ఆయన కేఫాకును తరువాత పంద్రెండు గురికిని కనబడెను. అటుపిమ్మట ఐదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్కసమయమందే కనబడెను. (1 కొరింథీ. 15:3-6)

అందరికి కడపట కాలమందు పుట్టినట్టున్ననాకును కనబడెను (1 కొరింథీ 15:8)

**46. యేసు యొక్క పునరుత్తానము ఆయన బిడ్డలకు నూతన జీవితమును తెచ్చుచున్నది.**

నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు (యోహాను 15:19)

మనము ఆయన ద్వారా జీవించుచున్నట్లు. దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. దీని వలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్ష పరచబడెను. మనము దేవుని ప్రేమించితిమని కాదు తానే మనలను ప్రేమించి మనపాపములకు ప్రాయశ్చిత్తమైయుండుటకు తన కుమారుని పంపెను ఇందులో ప్రేమ యున్నది. ప్రియులారా దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకనినొకడు ప్రేమింపబద్ధులమైయున్నాము. ( 1యోహాను 4:9-11)

"ఇకను జీవించువాడను నేనుకాదు. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు". (గలతీ 2:20)

పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసు క్రీస్తునందు నిత్యజీవము. (రోమా 6:23)

సృష్టింపబడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముతున్నాము. (రోమా 8:39)

మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయమును పొందుచున్నాము. (రోమా 8:37)

ఇట్లుండగా ఏ మందుము ? దేవుడు మన పక్షామున నుండగా మనకు విరోధి ఎవడు ? తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుతీయక మన అందరి కొరకు ఆయన అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు ? (రోమా 8:31,32)

కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏశిక్షా విధియ లేదు. (రోమా 8:1)

జీవించువారిక మీదట తమకొరకుకాక తమ నిమిత్తము మృతి పొంది తిరిగి లేచిన వాని కొరకు జీవించుటకు ఆయన అందరి కొరకు మృతి పొందెననియు నిశ్చయించు కొనుచున్నాము - (2 కొరింధీ 5:15)

నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళు చున్నాను. నేను వెళ్ళిన యెడల మీకు స్థలము సిద్ధపరచి నేనుండు స్థలములో మీరును ఉండు లాగున మరల వచ్చి నాయొద్దనుండుటకు మిమ్మును తీసుకొని పోవుదును. (యోహాను 14:2-3)

నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను. (లూకా 23:43)

మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు

స్తుతింపబడునుగాక మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన సజీవ నిరీక్షణ మనకు కలుగునట్లు అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను. (1 పేతురు 1:3,4)

మీరాయనను చూడక పోయినను ఆయనను ప్రేమించుచున్నారు. ఇప్పుడు ఆయనను కన్నులారా చూడకయే విశ్వసించి మీ విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మ రక్షణనుపొంది చెప్పనశక్యమును, మహిమాయుక్తమునైన సంతోషముగల వారై ఆనందించుచున్నారు. (1 పేతురు 1:8,9)

భాగము పదకొండు

## యేసు తన సంఘమును నిర్వహించును

**47. యేసు తన సంఘమును కట్టుచున్నాడు.**

**"....నా సంఘమును కట్టుదును " (మత్తయి 16:18)**

**48. తనను బయలుపరచునట్లు యేసు పరిశుద్ధవాక్యమును ఉపయోగించును.**

లేఖనములన్నింటిలో తనను గూర్చిన ప్రవచనముల భావమును వారికి తెలిపెను (లూకా 24:27)

**49. తన వాక్యము ద్వారా తనను గూర్చిన విశ్వాసములోనికి దేవుడు తన బిడ్డల ద్వారా తెచ్చుచున్నాడు.**


యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమందు. జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను. (యోహాను 20:31)

ఆత్మయే జీవింపజేయుచున్నది. శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీకు చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి. (యోహాను 6:63)

క్రీస్తు సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడనుకాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి గ్రీసు దేశస్తునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది. ( రోమా 1:16 )



**50. తన ప్రజలను శక్తిమంతులుగా చేయుటకు పరిశుద్ధాత్మను యేసు పంపును.**



"తండ్రియొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణ కర్త అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్నుగూర్చి సాక్ష్యమిచ్చును. మీరు మొదటి నుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు". ( యోహాను 15:26, 27)

**51. యేసు యొక్క సాక్షులుగా నుండు అందరును ఆయనను గూర్చిన సువార్త అన్నిచోట్ల విస్తరింప సహాయపడుచున్నారు.**

ఫిలిప్పు నోరు తెరచి ఆలేఖనమును అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను. (అపొస్తలులు 8:35)

అపోస్థలులు ప్రతిదినమును దేవాలయములోను

ఇంటింటను మానక సువార్తను బోధించుచు యేసేక్రీస్తని ప్రకటించుచుండిరి, (అపోస్తలులు 5:42)

యేసును గూర్చిన కీర్తి త్వరలో గలిలయ ప్రాంతములందంతట వ్యాపించెను. (మార్కు 1:28 )

కాబట్టి మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులుగా చేయుడి. (మత్తయి 28 : 19 )

## 52. యేసు యొక్కసంఘము వృద్ధియగుచున్నది.

దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరుషలేములో బహుగా విస్తరించెను మరియు యూదులలో అనేకులు విశ్వాసమునకులోబడిరి. (అపోస్తలులు 6:7 ).

రక్షణ పొందుచున్న వారిని ప్రభువు అనుదినము సంఘములో చేర్చుచుండెను (అపోస్తలులు 2:47)

క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారగువరకు ఆయన ఈలాగునియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి జెందుటకును, పరిచర్యధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందిరిని కాపరులను గాను ఉపదేశకులను గాను నియమించెను. (ఎఫెసీ 4:11-13)

**53. విశ్వసించు వారుక్రైస్తవులని పిలువబడుదురు**

**మొట్టమొదట అంతియొకయలోని శిష్యులు క్రైస్తవులని పిలువబడిరి. ( అపోస్తలులు 11:26 )**

**54. క్రైస్తవులు యేసును మరి ఎక్కువగా తెలిసికొనుచుండిరి.**

మన ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధిపొందుడి ( 2 పేతురు 3:18)

**యేసు తన బిడ్డలను మోక్షమందుచేర్చుకొనును.**

55. మోక్షమహిమలోనికిని, శక్తిలోనికిని యేసు ఎక్కి వెళ్ళెను.


వారు చూచుచుండగా ఆయనపైకి ఎత్తబడెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయననుకొనిపోయెను (అపోస్తలులు 1:9)

సింహాసనముపై ఆసీనుడైనవాడు దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు. మరకతమువలె ప్రకాశించు ఇంద్రధనస్సు సింహాసనమును ఆవరించియుండెను ( ప్రకటన 4:3 )

యేసుక్రీస్తు శిష్యులనుచూచి-పరలోకమందును, భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది అనెను. (మత్తయి 28:18)

**56. యేసు మరల ప్రసన్నమగును.**

మీ యొద్దనుండి పరలోకమునకు కొనిపోబడిన యీయేసే ఏరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆరీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి (అపోస్తలులు 1:11 )



ఇదిగో ఆయన మేఘములతో వచ్చుచున్నాడు ప్రతినేత్రము ఆయననుచూచును (ప్రకటన 1:7)

మెరుపు తూర్పున పుట్టి పడమటి వరకు యేలాగుకనడునో అలాగే మనుష్య కుమారుని రాకడయునుండును (మత్తయి 24 :27)

శ్రీమంతుడును అద్వితీయ శక్తి వంతుడైన సర్వాధిపతి యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నాడు. (1 తిమోతి 6:15)

" ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను " (ప్రకటన 22:7)

**57. తనరాకడయపుడు యేసు మరణించిన వారిని జీవింపజేయును.**

మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను మృతులుదేవుని కుమారుని శబ్దము విను గడియ వచ్చుచున్నది. ఇప్పుడే వచ్చియున్నది. దానిని వినువారు జీవింతురని మీతో నిశ్చయముగాచెప్పుచున్నాను.(యోహాను 5:25)

**58. యేసు తన బిడ్డలను మహిమ పొందజేయును.**

ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను. మనమందరము నిద్రించము గాని మనమందరము

మార్పుపొందుదుము. బూరమ్రోగును అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు. మనము మార్పు పొందుదుము. క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది ( 1. కొరింథీ 15:51-53)

మనపౌరస్థితి పరలోకమందున్నది అక్కడ నుండి రక్షకుడైన యేసు క్రీస్తు ప్రభువు నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకులోబరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపముగల దానిగా మార్చును ( ఫిలిప్పీ 3:20-21)

ప్రియులారా! ఇప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదమో అది ఇంకను ప్రత్యక్ష పరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన ఉన్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని ఎరిగి యున్నాము. (1. యోహాను 3:2)

### 59. యేసు రాకడయందు ఇప్పటికాల లోకము నశింపబడును దేవుడన్నిటిని నూతన పరచును

ప్రభువుదినము దొంగ రాత్రి వేళవచ్చునట్లు వచ్చును. ఆదినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కిలివేండ్రముతో లయమైపోవును. భూమి దాని

మీదనున్న కృత్యములు దహించబడును (2 పేతురు 3:10 )

అయినను మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును, క్రొత్తభూమికొరకును కనిపెట్టుచున్నాము వాటి యందు నీతి నివశించును. (2 పేతురు 3:13 )

అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పును. ( ప్రకటన 21:5 )

**60. యేసు తన బిడ్డలకొరకు ఒక స్థలమును సిద్ధపరచును.**

నాతండ్రి ఇంట అనేక నివాసములు కలవు లేని యెడల మీతో చెప్పుదును మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. (యోహాను 14:2)

అంతటనేను క్రొత్త ఆకాశమును క్రొత్తభూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించి పోయెను. సముద్రము ఇకలేదు మరియు నూతన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తెవలె సిద్ధపడి, పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట యోహాను అను నేను చూచితిని. అప్పుడు ఇదిగో దేవుని

నివాసము మనుష్యులతో కూడ ఉన్నది. ఆయన వారితో నివశించును వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారిదేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బింధువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దు:ఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. (ప్రకటన 21:1-4)

యేడుగురుదేవ దూతలలోఒకడు యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దేవుని మహిమగలదై దిగి వచ్చుట నాకు చూపెను. దాని వెలుగు స్ఫటికము వలె స్వచ్ఛమైన సూర్యకాంతపురాయి వంటి అమూల్య రత్నమును పోలియున్నది. ( ప్రకటన 21 : 10-11)

పట్టణపురాజ వీధి, శుద్ధసువర్ణమయమై ఆవలి వస్తువులు కనబడు గాజును పోలియున్నది. (ప్రకటన 21:21)

దానిలో ఏదేవాలయమును నాకు కనబడ లేదు. సర్వాధికారియైన, ప్రభువైన దేవుడును, గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమైయున్నారు. ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దాని కక్కర లేదాయెను. దేవుని మహిమయే దానిలో ప్రవేశించుచున్నది. గొఱ్ఱెపిల్లయే దానికి దీపము (ప్రకటన 21:22,23)

మరియు స్ఫటికము వలె స్వచ్ఛమైన పవిత్ర జీవజలనది దేవుని యొక్కయు గొఱ్ఱపిల్ల యొక్కయు సింహాసనమునొద్ద నుండి ఆ పట్టణపు రాజ వీధి మధ్యగా బయలు వెడలుట ఆదూత నాకు చూపెను. ఆనది యొక్క ఈవలను ఆవలను జీవ వృక్షముండెను. అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరుచుటకై వినియోగమగును ( ప్రకటన 22:1-2)

**61. యేసు తన పిల్లలను మోక్షమునకు తీసికొనిపోవును.**

నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్దనుండుటకు మిమ్ములను తీసికొనిపోవుదును. (యోహాను 14:3)

తన మహిమతో మనుష్య కుమారుడును ఆయనతోకూడ సమస్త పరిశుద్ధదూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయబడుదురు. గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరు పరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును. అప్పుడు రాజు తన కుడి వైపున ఉన్నవారిని చూచి నాతండ్రి చేత ఆశీర్వదింపబడిన వారలారా రండి లోకముపుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి (మత్తయి 25:31-34)

అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి శపింపబడిన వారలారా నా యొద్ద నుండి సాతానుకును

వానిదూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి అనును (మత్తయి 25:41 )

అట్లే వీరు నిత్య శిక్షకును నీతి మంతులు నిత్యజీవమునకును పోవుదురు (మత్తయి 25:46 )

నేడు నీవునాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను (లూకా 23:43)

అటు తరువాత నేను చూడగా ఇదిగో ప్రతిజనములో నుండియు, ప్రతి వంశములో నుండియు, ప్రజలలో నుండియు ఆయాభాషలు మాట్లాడు వారిలోనుండియు వచ్చి ఎవడును లెక్కింపజాలని ఒక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించివారై, ఖర్జూరపు మట్టలు చేత బట్టుకొని సింహాసనము ఎదుటను, గొఱ్ఱెపిల్ల ఎదుటను నిలువబడి సింహాసనాసీనుడైన మా దేవునికిని, గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి. దేవదూతలందరును సింహాసనము చుట్టును పెద్దలు చుట్టును ఆ నాలుగు జీవులచుట్టును నిలువబడియుండిరి. వారు సింహాసనము ఎదుట సాగిలపడి - ఆమేన్, నిరంతరము మా దేవునికి స్తోత్రమును, మహిమయు, జ్ఞానమును, కృతజ్ఞతాస్తుతియు, ఘనతయు, శక్తియు, బలమును కలుగునుగాకని దేవుని ఆరాదించిరి - ఆమేన్ ( ప్రకటన 7:9-12)

## 62. ముగింపు మాటలు

నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. అయినను శరీరముతో నేను జీవించుటయే నాకున్న పనికి ఫలసాధనమైన యెడల నేనేమి కోరుకొందునో నాకు

తోచలేదు. ఈరెంటి మధ్యను ఇరుకున పడియున్నాను. నేను వెడలిపోయి క్రీస్తుతోకూడ నుండవలెనని నాకు ఆశయున్నది. అది నాకు మరిమేలు అయినను నేను శరీరము నందు నిలిచి యుండుట మిమ్మునుబట్టి మరి అవసరమైయున్నది. ( ఫిలిప్పీ 1:21-24)

యెరూషలేములోను యూదయా, సమరయ దేశమంతటను భూదిగంతములవరకు నాకు సాక్షులుగానుందురు (అపోస్తలులు 1:8)

మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, కదలనివారై, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తికలిగియుండుడి. ( 1 కోరింథి 15:58 )

విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు మన యెదట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము.

తొట్రిల్లకుండమిమ్మును కాపాడుటకును, శక్తిగల మన రక్షకుడును, అద్వితీయ జ్ఞానియునైన దేవునికి మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మహిమయు, మహాత్మ్యమును ఆదిపత్యమును యుగములకు పూర్వమేగాక ఇప్పుడును నిరంతరము కలుగునుగాక. అమేన్ (యూదా 1:24-25)

